
ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర | సంపుటి : 01 | సంచిక : 270 | హైదరాబాద్ | బుధవారం 01 జనవరి 2025 | పేజీలు : 4 | వెల రూ.6/-





## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి: తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని చెప్పారు.



### సీఎస్‌గా బాధ్యతలు
## స్వీకరించిన విజయానంద్ !

ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. మాజీ సీఎం నీరబ్ కుమార్ ఈరోజు (మంగళవారం) పదవీవిరమణ చేశారు.




### అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు
# వైసిపిపై విరుచుకుపడ్డ చంద్రబాబు

అయిదు కోట్ల ప్రజల కోసం కష్టపడుతున్నా..
పరదాలు లేవు, ఆటంకాలు లేవు..
నేరుగా ప్రజలతో మమేకం అవుతున్నా..
అయిదు కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అన్న ఏపి సిఎం

నరసరావుపేట : కూటమి గెలిస్తే ఏమీ చేయలేరంటూ కొంతమంది అబద్ధపు ప్రచారాలు సాగించారని, ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంటే వారు ఓర్వలేకపోతున్నట్లు సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలు టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఏమైనా చేయగలరని నిరూపించారన్నారు.



### యలమంద గ్రామంలో
# చంద్రబాబు పెన్షన్లు పంపిణీ

లబ్ధిదారులతో ఆప్యాయ పలకరింత
ఇంటిలోకి వెళ్లి వారి కష్ట సుఖాలు తెలుసుకున్న సిఎం
స్వయంగా కాఫీ కాచి లబ్ధిదారుడి కుటుంబానికి ఇచ్చిన చంద్రబాబు
లబ్ధిదారుడికి పించన్ తో పాటు అయిదు లక్షల సాయం



మరో లబ్ధిదారుడికి గృహం కేటాయింపు..

నరసరావుపేట: కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ప్రారంభించింది . ఇందులో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం నాడు పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో లబ్దిదారు శారమ్మ ఇంటికి వెళ్లారు.. ముందుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



## పేదల సామాజిక భద్రతకు ఎన్‌టీఆర్ భరోసా .. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ బ్యూరో) :పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టీఆర్ భరోసా పథకాన్ని అమలుచేస్తోందని.. క్షేత్రస్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణలో కొత్త సంవత్సరం నేపథ్యంలో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.




## రేషన్ బియ్యం అక్రమరవాణాపై ఏర్పాటు చేసిన సిట్ లో మార్పులు

సిట్ లోని నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు
నలుగురినీ తొలగించిన ఏపీ ప్రభుత్వం
కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు చోటు
కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతుండడంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# అల్లంపాడులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంపాల్గొన్న టిడిపి నాయకులు.





అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

మర్రిపాడు మండలంలోని అల్లంపాడు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు మంగళవారం ఉదయం 6 గంటలకు గ్రామ సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు హిమాం ఖాసీం, శ్రీనివాసులు సంయుక్తంగా కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , పాల్గొని వారి చేతుల మీదగా నగదును పింఛన్దారులకు అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు హిమాం ఖాసీం, శ్రీనివాసులు మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ లను 4000 రూపాయలకు పెంచి ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నగదు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం తో దీంతో ఆయా లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు సంక్షేమం, అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తుందన్నారు. ఆత్మకూరు నియోజవర్గంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్ని గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## పడమటి నాయుడుపల్లి పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు..

మర్రిపాడు మండలంలోని పడమటి నాయుడుపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు మంగళవారం ఉదయం 6 గంటలకు గ్రామ సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సంయుక్తంగా కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పడచల శ్రీనివాసులు యాదవ్, పాల్గొని వారి చేతుల మీదగా నగదును పింఛన్దారులకు అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు పడచల శ్రీనివాసులు యాదవ్,మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ లను 4000 రూపాయలకు పెంచి ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నగదు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం తో దీంతో ఆయా లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు సంక్షేమం, అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తుందన్నారు. ఆత్మకూరు నియోజవర్గంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం



రామనారాయణ రెడ్డి అన్ని గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు
# హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

అక్షర విజేత, దేవరపల్లి




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపైక్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు ఉండ వల్లి కృష్ణారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం దేవరపల్లి బస్టాండ్ ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సిహెచ్ రమేష్ అధ్యక్షత వహించారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి హోం మంత్రిగా పనిచేస్తున్న వ్యక్తి అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడటం తగదన్నారు ఆర్ఎస్ఎస్ మనువాద భావాజాలం అనుగుణంగా అమిత్ షా మాట్లాడుతున్నారని విమర్శించారు అంబేద్కర్ విమర్శించడం అంటే భారత రాజ్యాంగం మీద జరుగుతున్న దాడి గా చూడాలని అన్నారు కేంద్ర హోం మంత్రి పదవిలో అమిత్ షా కొనసాగటానికి ఎంత మాత్రమూ అర్హుడు కాదని అన్నారు పీకేఎస్ నాయకులు షేక్ మస్తాన్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తక్షణమే అమిత్ష ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం సుందర్ బాబు శాఖా కార్యదర్శి ఎస్ భగత్ ఏ ఎఫ్ టి యు న్యూ నాయకులు కే పెంటయ్య కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కే వినాయక మరియు కే రత్నాజీ ఏ శ్రీనివాసరావు మేడా వెంకటేశు కూచిపూడి నారాయుడు ఆచంట సుభాష్ చంద్రబోస్ వారా కృష్ణారావు బేతాళ శ్రీనివాసు చాపల నీలం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ డైరెక్టర్ ని కలిసిన శేషం.సుదర్శన్

## నెల్లూరుకు వన్ మెన్ కమిషన్ రాకపై చర్చించిన శేషం.సుదర్శన్


అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో :

నెల్లూరు జిల్లా ఎస్సీ సాంఘిక సంక్షేమ మరియు సాధికారిత డిప్యూటీ డైరెక్టర్ శోభారాణిని మంగళవారం నెల్లూరు, దర్గామిట్ట నందు వారి కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ కొప్పాల రఘు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఈనెల సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి పత్రిక ప్రకటన తేదీ 26, 31 వరకు అనగా 5 రోజులు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ కులగణాల సోషల్ ఆడిట్ దృష్ట్యా ప్రతి గ్రామ సచివాలయాల నందు ఎస్సీ జాబితా అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయాలని ఇందుకు సంబంధించిన విఆర్వో స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఈ విషయమై గ్రామస్థాయి ఎస్సీ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం పట్ల నాటికి ఎస్సీ జాబితాలో లోపాలను గుర్తించే సమయం లేదని ఇందుకు సంబంధించి గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వోలు కలిసి ముందస్తు ఎస్సీ కాలనీలలో దండోర వేయించాలని సూచించారు. అదేవిధంగా అధికారులు ఆ గ్రామాల్లో ఉన్న కాలనీలను సందర్శించి ఎస్సీ



కులగణాల సోషల్ ఆడిట్ పై మరియు వన్ మ్యాన్ కమిషన్ రాకపై అవగాహన కల్పించి వారి అభ్యంతరాలను ఫిర్యాదుల రూపంలో స్వీకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన షెడ్యూల్ కులాల వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా జనవరి 3,4న నెల్లూరుకు రాకపై జిల్లాలో ఉన్న ఎస్సీ కుల సంఘాల ప్రతినిధులు, సంస్థలు, అసోసియేషన్లు నాయకులతో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలోశేషం.సుదర్శన్ వెంట రవి,కిషోర్,శైలజ,ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులలో రైతుల సమస్యల పరిష్కారంకు శ్రీకారం..




తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్.

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండల పరిధిలోని నాగరాజుపాడు మరియు నేర్ధనంపాడు గ్రామాలలో ఎమ్మార్వో అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులో రైతులు సమస్యలను తహసీల్దార్ కి వినతులు, వారి యొక్క సమస్యలను తెలిపారు. ప్రధానంగా నేర్ధనం పాడు గ్రామంలో భూమిలేని నిరుపేదలు తమకు ప్రభుత్వం తరఫున రెండు ఎకరాల సాగు భూమిని కావాలని కోరగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వం ఎప్పుడైతే అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేపడుతుందో ఆనాడు భూమిలేని నిరుపేదలకు నిష్పక్షపాతంగా భూ పంపిణీలో చోటు దక్కే విధంగా చొరవ తీసుకుంటామని తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గురువారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జయచంద్ర,ఆర్ ఐ సాయి కిరణ్, వి ఆర్ ఓ రాజశేఖర్ రెడ్డి, సర్వేయర్ సుదర్శన్,మోహన్ కృష్ణ,వి ఆర్ ఏ పెంచలయ్య, రమణ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోందిలో నానో యూరియా ప్రాముఖ్యత



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

మర్రిపాడు మండలంలోని ఇర్లపాడు మరియు ఏపిలిగుంట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మర్రిపాడు మండల వ్యవసాయ అధికారి %ూ%. రామ మోహన్ గారు తెలియజేశారు.

ఇందులో భాగంగా ఇర్లపాడు మరియు ఏపిలిగుంట గ్రామాలలో సాగులో ఉన్న వరి పంటను పరిశీలించి అందులో ఆకు ముడత మరియు కాండం తొలుచు పురుగు ఉన్నట్లు గమనించడం జరిగింది. దీని నివారణకు గాను కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్పీ మందును ఒక ఎకరాకు 400 గ్రాములు పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఎరువుల యాజమాన్యం గురించి వివరిస్తూ కాంప్లెక్స్ ఎరువులు అయిన 20-20,0-13 ఎట్టి పరిస్థితులలో పై పాటుగా వేసుకోవద్దని వివరంగా తెలియజేశారు.

ప్రతి ఒక్క రైతు యూరియాకు ప్రత్యామ్నాయంగా నూతనముగా అందుబాటులోకి వచ్చిన నానో యూరియాను ఒక ఎకరాకు 500 ఎమ్మెల్ పిచికారి చేసినట్లయితే మంచి దిగుబడి ఫలితాలు వస్తాయని , రైతులకు రవాణా ఖర్చుల భారం కూడా తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే . వెంకటేశ్వర్లు, విఏఏ లు ఐ. రుక్మిణి, ఓ. లక్ష్మీదేవి మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు కార్యక్రమం.




అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన నల్లజర్ల లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కంటమణి శ్రీనివాసరావు కో-ఆపరేటివ్ కాలేజీ లో ఆ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన కళాశాల విద్యార్థులకు చైర్మన్ వసుంధర దేవి నగదు తో పాటు బహుమతులను అందజేయడం జరిగింది. అనంతరం ఎస్ ఆర్ కె కళాశాల చైర్మన్ కంటమణి వసుంధర దేవి మాట్లాడుతూ నూతన సంవత్సర, సంక్రాంతి సంబరాల దృష్ట్యా ముందుగానే కళాశాలలో ముగ్గుల పోటీలు వంటి సంస్కృత కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని .. మన సాంప్రదాయాలను చిరకాలం నిలుపుకోవాలని , రాబోయే తరం వారికి సంక్రాంతిపై అధ్యయనం చేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అజయ్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, డిసెంబరు, 31 (రిపబ్లిక్ న్యూస్) : ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ లు సమర్థవంతంగా పని చేయాలన్నారు.. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు..నూతనంగా గుర్తించిన ఇసుక రీచ్ లు హొళగుంద మండలం ముద్దటమాగి, నందవరం మండలంలోని నాగులదిన్నె, గంగవరం పర్యావరణ అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్ లలో సిసి కెమెరాలు పూర్తి స్థాయిలో ఎల్లప్పుడూ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో గనుల శాఖ అధికారి రవిచంద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, భూగర్భ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి శాంతకుమారి, తుంగభద్ర దిగువ కాలువ ఈఈ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**పాములపాడు-చెలిమిళ్ళ మధ్యనున్న తెలుగుగంగ**

## బ్రిడ్జిపై పగిలిన పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయండి.

**ఈ తెలుగు గంగ బ్రిడ్జికి ఇరువైపుల రక్షణ గోడ కూడా నిర్మించండి:- కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).**

**పాములపాడు డిసెంబర్ 31 (రిపబ్లిక్ న్యూస్):-**

పాములపాడు మండలంలోని, చెలిమిళ్ళ-పాములపాడు గ్రామాల మధ్య ఉన్న తెలుగు గంగ బ్రిడ్జిపై పగిలిన పైప్ లైన్ కు మరమ్మత్తులు చేపట్టాలని, ఈ బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ కూడా నిర్మించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న మాట్లాడుతూ ఈ పాములపాడు-చెలిమిల్ల గ్రామాల మధ్యనున్న తెలుగు గంగ బ్రిడ్జిపై ఎన్ హెచ్ 340 సి నేషనల్ హైవేకు మట్టి, బిలుకుతోనే భారీ వాహనాలు, మరియు ఇతర వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని, గత 20 రోజుల క్రితం ఈ వాహనాలలో ఏదో ఒకటి తగిలి ఈ వాటర్ పైప్ లైన్ పగిలిపోవడం జరిగిందని, దీనిని ఏ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. ఈ పైప్ లైన్ లీక్ ద్వారా వచ్చిన నీళ్ల వలన బ్రిడ్జిపై ఇరువైపులా కాలువలై నీళ్లు పారి, వృధా అవుతున్నాయని, దీనిని వెంటనే అధికారులు అరికట్టకపోతే, బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎందుకు ఎందుకంటే 2009 వరదలప్పుడు నీళ్ల వలననే ఈ బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని, ఇప్పుడు కూడా ఈ పైప్ లైన్ లీకు నీళ్ల వలన, హైవే పనులకు వెళ్లే భారీ వాహనాల వలన ఈ బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరించారు. కనుక అధికారులు, ప్రభుత్వం వెంటనే ఈ పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి, బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమిళ్ళ, లింగాల,ఇస్కాల,నాగంపల్లి, మరియు కొత్తపల్లి మండలంలోని గ్రామాల ప్రజలు, వాహనదారులు పాల్గొనడం జరిగింది.



# ప్రజాభిష్టమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**6 నెలల పాలనలో నిరూపించాం**

**మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత**

**మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట**

**రాయలసీమను అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం**

**లికర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి డిసెంబర్31 (రిపబ్లిక్ న్యూస్) : ఐదేళ్ల జగన్ అరాచక పాలనపై తీవ్రమైన విరక్తి, వ్యతిరేకతతో వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి కూటమి ప్రభుత్వానికి ఏ ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టారో అందుకు అనుగుణంగా ప్రజాభిష్టం మేరకే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్రా న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. 2025 ఆంగ్లనామ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి ఫరూక్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు.

మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత అని సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.

ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని, రాయలసీమ ప్రాంత ముఖద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటుకు శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి పంపడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

రాయలసీమను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి అధికారంలోకి వచ్చిన 6 నెలల వ్యవధిలోనే హైకోర్టు బెంచ్ ని కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ లో ఆమోదముద్ర వేసిన వెంటనే శాసనసభ,శాసనమండలిలో కూడా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదించడం రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం జరిగిందన్నారు.

హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తీర్మానాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ వాసిగా, స్థానికునిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హోదాలో శాసనసభ, శాసనమండలి లో ప్రవేశపెట్టడం,2024 సంవత్సరం తనకు మర్చిపోలేని జ్ఞాపకాన్ని మిగిల్చిందని ఫరూక్ పేర్కొన్నారు

మూడు రాజధానుల పేరుతో దగా దగా

2014-2019 టిడిపి ప్రభుత్వం హయాంలో కర్నూల్ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ,2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు,కర్నూల్ ను న్యాయ రాజధాని అంటూ ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మభ్య పెట్టారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు.

ఐదేళ్ల లో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు.

ఏపీలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించి అరాచక పాలన సాగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనిని విమర్శించారు

టిడిపి ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను కక్ష సాధింపుతో ప్రజా వేదికను కూల్చడం నుంచి రివర్స్ టెండర్రింగ్ పేరుతో పనులన్నింటిని నిలిపివేసి, వేధింపుల రాజకీయాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ధ్వజమెత్తారు

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం పై, విరక్తితో కూటమికి రాష్ట్ర ప్రజలంతా తిరుగులేని మెజార్టీ ఇచ్చి, జగన్ పార్టీకి కేవలం 11 సీట్లను ఇచ్చి రాష్ట్ర ప్రజానీకం తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి సాగనంపారని అన్నారు

ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా, అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు.

ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తో 6 నెలల్లోనే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు చర్యలు, విద్యా వైద్య రంగాల అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం, రాష్ట్రంలోని అన్ని కులాల సంక్షేమమే లక్ష్యంగా, పాలనాపరమైన విధానంలో కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగింది అన్నారు.

ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం నుండి వెళ్లిపోయిన పెట్టుబడిదారులు, పారిశ్రామిక దిగ్గజ సంస్థలన్నీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకంతో తిరిగి ఏపీ లోకి క్యూ కట్టడం ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనం అని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం పూర్తిగా నేల చూపులు చూసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనారిటీల సంక్షేమానికి తిరిగి జీవం పోయడం జరిగిందని పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన పథకాలకు కూడా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయని కారణంగా ఏపీకి తీవ్ర నష్టం చేకూరిందని , దీన్ని సరిదిద్దేందుకు కేంద్రం నుంచి తిరిగి నిధులను రప్పించుకునేందుకు రాష్ట్రం తరఫున వాటాలను కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళికాబద్ధంగా విడుదల చేయడం జరుగుతున్నదని అన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.

ప్రతినెల మొదటి తేదీన నే ఉద్యోగులకు జీతాలు చెల్లింపులు, పింఛన్ దారులకు ఇంటింటికి వెళ్లి నగదు రూపంలో ఇవ్వడం, ఎవరైనా ఒక నెల, రెండో నెల పింఛన్ తీసుకోలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ.. ఒకేసారి మూడు నెలల పింఛన్ తీసుకునే విధంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ0 మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు.

రాష్ట్ర%శీ%లోని మైనార్టీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్లో రూ. 4300 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.

రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో కృషి చేస్తున్నదని అన్నారు.

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రజల మనసులను చూరగొంటూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక పనిగట్టుకుని విమర్శలు చేస్తు%శీ%డటం వారి అవివేకానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

గత ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఆ పార్టీ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదని, సోషల్ మీడియా ద్వారా లేనిపోని విమర్శలు చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతుండడం రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని మంత్రి పేర్కొన్నారు.

కొత్త సంవత్సరం 2025 లో సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రెట్టించిన ఉత్సాహంతో , ప్రజల ఇస్తున్న భరోసాతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై?

- రోహిత్ శర్మ సంచలన నిర్ణయం
- జనవరి 3న సిడ్నీ టెస్టు ప్రారంభం
- అదే చివరి మ్యాచ్ కావచ్చనే ప్రచారం
- నిర్ణయాన్ని బీసీసీఐ పెద్దలకు తెలియజేసిన హిట్‌మ్యాన్
- రోహిత్ మనసు మార్చుకునే అవకాశం లేనట్టే



**ఆస్ట్రేలియాతో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరిదైన 5వ మ్యాచ్ ముగిసిన తర్వాత భారత కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్నాడని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పేర్కొంది. రిటైర్‌మెంట్ ప్రకటనకు హిట్‌మ్యాన్ సిద్ధంగా ఉన్నాడని, తన నిర్ణయం గురించి బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లతో ఇప్పటికే మాట్లాడాడని, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం ఉండకపోవచ్చని కథనం పేర్కొంది. వీడ్కోలు ప్రకటనకు సంబంధించి నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదు. కానీ, భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య సిడ్నీ వేదికగా జరగనున్న చివరి టెస్ట్ మ్యాచ్ తర్వాత ఈ ప్రకటన ఉండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఒకవేళ భారత జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధిస్తే అప్పటివరకు కొనసాగుతానంటూ సెలెక్టర్లను రోహిత్ శర్మ కోరనున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి.**

రోహిత్ శర్మ, భారతీయ క్రికెట్ జట్టుకు ఒక అమూల్యమైన ఆస్తి అని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న రోహిత్ శర్మ, భారతీయ క్రికెట్‌లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికాడు. మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, జట్టును అనేక విజయాలకు నడిపించాడు. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.ముంబై ఇండియన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ అనేక ఐపీఎల్ టైటిల్స్‌ను గెలుచుకున్నాడు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ మరియు 2016 టీ20 ప్రపంచకప్‌లలో భారత జట్టును విజయం వైపు నడిపించాడు. ఇక గతేడాది జరిగిన టీ20 ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించాడు.

### టెస్టుల్లో విఫలమవుతున్న హిట్‌మ్యాన్

అయితే టెస్ట్ క్రికెట్ పై మాత్రం రోహిత్ శర్మ తన ముద్ర వేయలేకపోయాడు.తాజాగా జరుగుతున్న ఆస్ట్రేలియా సిరీస్‌లో సైతం రోహిత్ శర్మ తడబడుతున్నాడు. 3 మ్యాచ్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ బ్యాటింగ్ సగటు 6.20 ఉంది. క్రీజులో నిలదొక్కుకోవడానికే రోహిత్ శర్మ ఇబ్బందిపడ్డాడు.బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత జట్టు ఐదు టెస్ట్ మ్యాచులను ఆడుతోంది. రోహిత్ శర్మ దూరం కావడంతో మొదటి టెస్ట్ మ్యాచ్‌కు స్టార్ బౌలర్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహించాడు. మొదటిసారే కెప్టెన్సీ చేపట్టినప్పటికీ , కెప్టెన్‌గా జట్టుకు విజయాన్ని అందించాడు. తర్వాత రోహిత్ రావడంతో అతను తిరిగి పగ్గాలు చేపట్టాడు. అయితే రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. వర్షం సాయంతో మూడో టెస్ట్ మ్యాచ్ డ్రా చేసుకున్న రోహిత్ సేన, నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో దారుణంగా ఓడిపోయింది. కెప్టెన్‌గా, ప్లేయర్‌గా రెండింటిల్లోనూ రోహిత్ శర్మ ఫెయిల్ అయ్యాడనే చెప్పాలి. దీంతో అతను రిటైర్మెంట్‌పై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకుంటాడని ప్రచారం జరుగుతోంది. జనవరి 3న సిడ్నీ టెస్టు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు కొనసాగితే.. జనవరి 7వ తేదీ రోహిత్ శర్మ టెస్టు కెరీర్‌కు చివరి రోజు కావచ్చనే ప్రచారం జరుగుతోంది. మరి ఈ ప్రచారంపై రోహిత్ శర్మ ఎలా స్పందిస్తాడో చూడాలి.



# టీమిండియా.. ఫుల్ బిజీ

- 2025లో భారత క్రికెట్ జట్టుకు విరామం లేని షెడ్యూల్
- ఏడాది ఆరంభం నుంచి చివరి వరకు మ్యాచులే..
- జనవరి 3న ఆస్ట్రేలియాతో టెస్ట్ మ్యాచ్ నూతన ఏడాది ప్రారంభం
- ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, స్వదేశంలో ఆసియా కప్ సహా పలు ద్వైపాక్షిక సిరీస్‌ల ఖరారు
- బంగ్లాదేశ్, వెస్టిండీస్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలతో ఖరారైన షెడ్యూల్స్
- అర్హత సాధిస్తే జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్, వేసవిలో ఐపీఎల్ షెడ్యూల్

**మరికొన్ని గంటల్లోనే 2024 ఏడాది కాలగర్భంలో కలిసిపోనుంది. క్రీడారంగంలో క్రికెట్ విషయానికి వస్తే ఈ సంవత్సరం భారత్ జట్టుకు బాగానే కలిసి వచ్చింది. ముఖ్యంగా 'ఐసీసీ టీ20 వరల్డ్ కప్'ను టీమిండియా ముద్దాడింది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ ట్రోఫీని భారత్ జట్టు గెలుచుకుంది. ఇక, పలు ద్వైపాక్షిక సిరీస్‌లను కూడా సొంతం చేసుకుంది. అయితే, మెల్‌బోర్న్ టెస్ట్ మ్యాచ్‌లో ఓటమితో ఏడాదికి వీడ్కోలు పలకాల్సి వచ్చింది.**

భారత జట్టు సరికొత్త ఉత్సాహంతో కొత్త ఏడాది 2025లో తన క్రికెట్ ప్రయాణాన్ని మొదలు పెట్టనుంది. జనవరి 3న సిడ్నీలో ఆస్ట్రేలియాతో టెస్ట్ మ్యాచ్ ద్వారా ఈ ఏడాదిని ఆరంభించనుంది. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత టెస్ట్ స్పెషలిస్టులు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీ20 జట్టు స్వదేశంలో ఇంగ్లాండ్‌తో ఐదు టీ20 సిరీస్ ఆడనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రెండు జట్లతో టీమిండియా వన్డే సిరీస్‌లు ఆడనుంది. హైబ్రీడ్ మోడల్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఆడనుంది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత వేసవిలో ఐపీఎల్ సందడి ఉంటుంది. మార్చి 14 నుంచి మే చివరి వరకు షెడ్యూల్ ఉంటుంది. ఆ తర్వాత జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. టీమిండియా అర్హత సాధిస్తే ఈ మ్యాచ్‌లో ఆడుతుంది. అక్టోబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ద్వైపాక్షిక సిరీస్‌లు ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు జరగనున్నాయి. ద్వైపాక్షిక సిరీస్‌లలో భాగంగా భారత జట్టు 13 టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.

### భారత్‌కూ చాన్స్ ఉంది

2025 వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సౌతాఫ్రికా ఫైనల్‌కు చేరగా, రెండో స్థానం కోసం ఆయా జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరాలన్న టీమ్‌ఇండియా ఆశలు ఆవిరవుతున్నట్లు కనిపిస్తున్నాయి. తాజాగా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టు ఓటమితో భారత్ ఫైనల్ అవకాశాలు పూర్తిగా సంక్లిష్టంగా మారాయి. ఆస్ట్రేలియాకు తాజా విజయంతో ఫైనల్ చేరే అవకాశాలు మరింత మెరుగయ్యాయి. ప్రస్తుతం ఆసీస్ 61.46 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత డబ్ల్యూటీసీ ఈ సైకిల్‌లో భారత్ ఆడాల్సింది ఇంకో మ్యాచ్ మాత్రమే. బాక్సింగ్ డే టెస్టులో ఓటమితో ఫైనల్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. టీమ్‌ఇండియా ప్రస్తుతం 52.78 శాతంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఈ సిరీస్‌లో ఆఖరి టెస్టులో గెలిచినా, టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరాలంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. కొత్త సంవత్సరంలో ఆస్ట్రేలియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో శ్రీలంకతో ఆసీస్ రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఆసీస్ 0- 2 తో ఓడితే, భారత్‌కు ఛాన్స్ ఉంటుంది. అప్పుడు భారత్ ఖాతాలో 55.26 పర్సెంటేజీ ఉంటుంది. ఆస్ట్రేలియా 53.51 శాతానికి పడిపోతుంది. ఇక శ్రీలంక 53.85 శాతం వద్దే నిలిచిపోతుంది. అయితే ఆస్ట్రేలియాపై భారత్ ఆఖరి టెస్టులో గెలిస్తేనే ఈ సమీకరణాలు ముందుకొస్తాయి. ఒకవేళ శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు డ్రా అయితే, అప్పుడు మెరుగైన స్థానంలో ఉన్న జట్టు టాప్ 2 లోకి చేరుతుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ నెగ్గినప్పటికీ, శ్రీలంకతో సిరీస్‌లో ఆస్ట్రేలియా ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా, టీమ్‌ఇండియా అవకాశాలు గల్లంతే. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ ఓడినా, మ్యాచ్‌ను డ్రా గా ముగించినా అధికారికంగా ఫైనల్ రేసు నుంచి టీమ్‌ఇండియా నిష్క్రమిస్తుంది.

### షెడ్యూల్ ఇదీ..

**2025లో టీమిండియా షెడ్యూల్ ఇదే**

**జనవరి-ఫిబ్రవరిలో**

ఇంగ్లాండ్‌తో 3 వన్డేలు, 5 టీ20లు (స్వదేశంలో)
తొలి టీ20- జనవరి 22 (చెన్నై)
రెండవ టీ20- జనవరి 25 (కోల్‌కతా)
మూడవ టీ20- జనవరి 28 (రాజ్‌కోట్)
నాలుగవ టీ20 - జనవరి 31న (పుణె)
ఐదవ టీ20- ఫిబ్రవరి 2 (ముంబై)

తొలి వన్డే - ఫిబ్రవరి 6 (నాగ్‌పూర్)
రెండవ వన్డే - ఫిబ్రవరి 9 (కటక్)
మూడవ వన్డే - ఫిబ్రవరి 12 (అహ్మదాబాద్)

**ఫిబ్రవరి-మార్చి 2025లో**

**ఛాంపియన్స్ ట్రోఫీ (యూఏఈ/పాకిస్థాన్)**

1. ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్- ఫిబ్రవరి 20 (దుబాయ్)
2. భారత్ వర్సెస్ పాకిస్థాన్ - జనవరి 23 (దుబాయ్)
3. ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ -మార్చి 1 (దుబాయ్)

**జూన్-ఆగస్టులో ఇంగ్లండ్‌లో పర్యటన**

1వ టెస్ట్ జూన్ 20 -24 (లీడ్స్)
2వ టెస్ట్ జూలై 2 -6 (బర్మింగ్‌హామ్)
3వ టెస్ట్ జూలై 10 - 14 (లండన్)
4వ టెస్ట్ జూలై 23 -27 (మాంచెస్టర్)
5వ టెస్టు జూలై 31 - ఆగస్టు 4 (లండన్)

**ఆగస్టు 2025లో బంగ్లాదేశ్‌లో టీమిండియా పర్యటన**

**3 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు**

అక్టోబర్ 2025లో స్వదేశంలో వెస్టిండీస్‌తో 2 టెస్టులు
అక్టోబర్ 2025లో స్వదేశంలో ఆసియా కప్(టీ20 లో)
అక్టోబరు-నవంబర్ 2025లో ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా. 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల షెడ్యూల్.